ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

నెల్లూరు(బృందావనం): నగరంలోని వైఎమ్సీఏ గ్రౌండ్స్‌లో చిల్డ్రన్స్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ మంగళవారం ప్రారంభించారు. రోజూ సాయంత్రం నాలుగు నుంచి రాత్రి పది గంటల వరకు ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు రాజారెడ్డి, ఎస్కే బాబు తెలిపారు.



ఉత్తమ స్కూల్‌గా తీర్చిదిద్దుతాం

నెల్లూరు (టౌన్): రాష్ట్రంలోనే బెస్ట్ స్కూల్‌గా వీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దనున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. పాఠశాలను ఆయన సందర్శించారు. కమిషనర్ సూర్యతేజ, అనూరాధ, విజేత పాల్గొన్నారు.

అధ్యయనోత్సవాలు

నెల్లూరు(బృందావనం): నగరంలోని రంగనాథస్వామి దేవస్థానంలో అధ్యయనోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు, ఈఓ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

రక్షణ ఉపకరణాలను వినియోగించాలి

నెల్లూరు(బారకాసు): విధి నిర్వహణలో భూగర్భ డ్రైనేజీ కార్మికులు రక్షణ ఉపకరణాలను విధిగా వినియోగించాలని అదనపు కమిషనర్ నందన్ సూచించారు. ఈ మేరకు కార్పొరేషన్ కార్యాలయంలో భూగర్భ డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికులకు శిక్షణ తరగతులను మంగళవారం నిర్వహించారు.